ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 07 మే , 2026 | పేజీలు : 06

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ

## వధూవరులకు ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** మండలంలో జరిగిన సిపిఐ నాయకులు వీరమల్ల యాదయ్య,కురుమిద్దె మల్లయ్యల కుమారుల వివాహ వేడుకలలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ బంధాలు సమాజ నిర్మాణానికి బలమైన పునాది అవుతాయని,వధూవరులు పరస్పర గౌరవంతో,ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఇలాంటి శుభకార్యాలు కుటుంబాలను,సమాజాన్ని మరింత దగ్గర చేస్తాయని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,రాష్ట్ర నాయకుడు గోదా శ్రీరాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి,బండి జంగమ్మ,చెక్క వెంకటేష్,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,చిలివేరు అంజయ్య తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య సిబ్బంది కొరత

## చండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

### కీలకమైన ఫార్మసిస్టు ఫోస్టు ఖాళీ

### సూపర్ వైజర్ పోస్టులు రెండు ఖాళీ

### 25మంది ఎఎన్ఎమ్ పోస్టులకు 9 పోస్టులు ఖాళీ




**ప్రజాపక్షం/చండూరు:** నిత్యం వందల సంఖ్యలో రోగులు వచ్చిపోయే చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కీలకమైన సిబ్బంది కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. చండూరు మున్సిపల్ పట్టణం తో పాటు మండలంలోని 18 గ్రామ పంచాయతీ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టు కోరత , సూపర్ వైజర్ల కొరత , ఎఎన్ఎం కొరత ఏర్పడింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే మందులను సరైన వినియోగం , నిల్వ , పంపిణీ చూసుకునే ఫార్మసిస్టు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఎఎన్ఎంలు గర్భిణీ స్త్రీలు ,పిల్లల ఆరోగ్యం సేవలు టీకాలు వంటి ముఖ్యమైన సేవలును గ్రామాలలో అందిస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానంగా 10 రకాలు పోస్టులు ఉంటాయి. ముఖ్యంగా రోగులను పరీక్షించి చికిత్స అందించే వైద్య అధికారి, స్టాప్ నర్సులు ,ఫార్మసిస్టు , రక్తం ,మూత్రం వంటి పరీక్షలకు ల్యాబ్ టెక్నిషియన్ తో పాటు ఎఎన్ఎం లు కచ్చితంగా ఉండాలి. కాని చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టు , సూపర్ వైజర్స్ , ఎఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక ఫార్మసిస్టు, ఖాళీగా ఉన్న రెండు సూపర్ వైజర్లు పో స్టులు, 9 ఎఎన్ఎం పోస్టులులను తక్షణమే నియమించి ప్రజలకు ఆరోగ్య వంతమైన సేవలు అందే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**త్వరలోనే సిబ్బందిని నియమిస్తాం**
**మెడికల్ ఆఫీసర్ మాస రాజు**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు ఇప్పటికే పై అధికారులకు విన్నవించాం త్వరలోనే అన్ని ఫోస్టులు భర్తీ అవుతాయి.

**ఫార్మసిస్టు, సూపర్‌వైజర్ ఫోస్టులు వెంటనే భర్తీ చేయాలి : సిపిఐ మండల కార్యదర్శి సతీష్ కుమార్**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వందల సం ఖ్యలో ఆరోగ్య పరీక్షల కోసం ప్రజలు వస్తుంటా రు. మెడిసిన్ బాధ్యత గల ఫార్మసిస్టు, సూపర్‌వైజర్, పూర్తి స్థాయిలో ఎఎన్ఎంలు చండూరు పి హెచ్‌సిలో లేక పోడవం బాధాకరం. వెంటనే అన్ని రకాల ఫోస్టులను నియమించి ప్రజలకు వైద్యసేవలు అందించాలి. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధి కార్యాలయాన్ని ముట్టడిస్తాం.



# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం

## ధాన్యం కొనుగోలు కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యానికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, తూకాలు, రవాణా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. లారీలు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులు సైతం తమ ధాన్యాన్ని ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాల ప్రకారం కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ లాలు, ఏఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు రుణాలు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రానున్న ఖరీఫ్ సీజన్‌లో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రునాలు పీఏసీఎస్‌లు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రైతు వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. రైతులకు బ్యాంకులు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందేలా, పంటలకు మార్కెట్ సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రైతులకు అందేలా మెరుగైన సేవలను వ్యవసాయాధికారులు అందించాలని అన్నారు. రైతులకు సకాలంలో తక్కువ వడ్డీతో సకాలంలో రుణాలు అందించడంతోపాటు వాటిని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ రుషేంద్రమణి, ఎంపీడీవో శేషగిరిశర్మ, కృష్ణనాయక్, వెంకన్న, కందుకూరి అలివేలు, సుగుణకుమార్, పడిగపాటి వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సతీష్, సైదులు, రోహిత్, అజ్మీరా సైదులు, రమేష్, షఫి తదితరులు పాల్గొన్నారు.



# పదేపదే పవర్‌కట్! ఉక్కపోతలో ఉక్కిరిబిక్కిరి

## ఉదయం అదే పరిస్థితి.. రాత్రి అదే కష్టాలు

## నిద్ర లేక ప్రజల నానా అవస్థలు




**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలో విద్యుత్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. పగలు లోవోల్టేజ్, రాత్రి పదేపదే పవర్‌కట్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజుకు పలు మార్లు కరెంటు ట్రిప్పింగ్ కావడంతో గృహాలు, దుకాణాలు,చిన్న వ్యాపారాలు అస్తవ్యస్తమవుతున్నాయి. ఎండాకాలం లో విద్యుత్ వినియోగం పెరగడంతో లైన్లపై భారం అధికమైంది. ఏసీలు, కూలర్లు,ఫ్యాన్ల వినియోగం పెరగడంతో ట్రిప్పింగ్ సమస్య ఎక్కువైంది. లోవోల్టేజ్ కారణంగా ఫ్యాన్లు సరిగా తిరగడం లేదు. కూలర్లు, మిక్సీలు,మోటార్లు,ఇతర గృహోపకరణాలు పని చేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఫ్యాన్లు, కూలర్లు తిరగకపోవడంతో పాటు గృహోపకరణాలు పనిచేయడానికి సరిపడా కరెంటు అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. మొన్న కురిసిన వడగండ్ల వానతో చెట్లు,విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో సమస్య మరింత తీవ్రమైంది. పలు చోట్ల చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడటం, స్తంభాలు వంగిపోవడం, పాత వైర్లు దెబ్బతినడంతో సరఫరా నిలకడగా ఉండడం లేదు. దీంతో లోవోల్టేజ్‌కు పవర్‌కట్ కూడా తోడైంది.రాత్రివేళ కరెంటు పదేపదే పోవడంతో ఉక్కపోత, దోమల బెడదతో ప్రజలు నిద్ర లేక అలమటిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**రాత్రి వేళల్లో కరెంటు కోతలు**
**:శీలం దుర్గ,**(ఫోటో నెం:6 నల్లగొండ 16)

రాత్రిళ్లు కరెంటు పదేపదే పోతుండటంతో నిద్ర పట్టడం లేదు.ఉక్కపోత, దోమలతో చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి అని డాక్టర్స్ కాలనీ చెందిన శీలం దుర్గ కోరారు.

**లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉన్నది**
**కార్పెంటర్ తరుణోజు కృష్ణమాచారి**

సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో కూడా లోవోల్టేజ్ తీవ్రంగా ఉంది. మిషన్లు సరిగా పనిచేయక పని మధ్యలో ఆగిపోతోంది. ఉపాధి దెబ్బ తింటోంది అని కార్పెంటర్ తరుణోజు కృష్ణమాచారి చెపుకోచ్చారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి.

**సమస్యలను పరిష్కరిస్తాం :రంజిత్‌కుమార్,** ట్రాన్స్‌కో ఇన్‌చార్జి (ఫోటో నెం:6 నల్లగొండ 18)

కొన్ని ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్య ఉంది. వడగండ్ల వానతో చెట్లు, స్తంభాలు దెబ్బతిన్నాయి. మరమ్మతులు కొనసాగుతున్నాయి.లోడ్ పెంచి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం అని ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఏఈ రంజిత్‌కుమార్ అన్నారు.



## ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆకుల వర్షిత ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సిఎం కప్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 58 కేజీల విభాగంలో కాంస్య పథకాన్ని సాధించింది. క్రీడాకారిణి వర్షిత నిరుపేద కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అమ్మానాన్న ఫౌండేషన్ నిర్వాహకులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడాకారిణి వర్షితకు బుధవారం వారి నివాసంలో చేయూత నిచ్చి అండగా నిలిచారు. అనంతరం వర్షిత మాట్లాడుతూ తనను గుర్తించి క్రీడాకారిణిగా ఎదిగేందుకు సహకరించేందుకు ముందుకు వచ్చిన అమ్మానాన్న ఫౌండేషన్ నిర్వాహకులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీరాములు ఎన్నికయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బెల్లంకొండ శ్రీరాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీ పెద్దల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు.

## మట్టమ్మ కుటుంబానికి కాంగ్రెస్ అండ



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మట్టమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో బూర్గుల మట్టమ్మ దశదిన కర్మకు ఆయన హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టమ్మ మరణం ఆ కుటుంబానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, నారాయణ కృష్ణారెడ్డి, ఒగ్గు దేవయ్య, అభినయ్, కోడి నాగరాజు, నాగుల వాసు, సంకరమద్ది సుధీర్ రెడ్డి, మామిడి జానమ్మ, కందుకూరి నరేష్, ఒగ్గు రేణుక పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన సుర్వి సత్తయ్య కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్‌లో జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు ఆవుల నరేందర్, బొల్లం సతీష్, ఆవుల శ్రీధర్, ఆవుల భగవంతం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగోన్నతితోపాటు బాధ్యతలు పెరుగుతాయి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉద్యోగోన్నతితోపాటు బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ నందు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వెంకన్న, తిరుపతయ్యలు ఆర్‌ఎస్‌ఐలుగా, హెడ్‌క్వార్టర్స్‌లో ఏఎస్‌ఐగా పనిచేస్తున్న రామకోటి ఎస్‌ఐగా, గరిడేపల్లి పిఎస్ నందు హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకటయ్య ఏఎస్‌ఐగా ప్రమోషన్ పొందారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రమోషన్ పొందిన అధికారులకు ఆయన ప్రమోషన్ పత్రాలను అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. పోలీసు శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం పట్ల, కుటుంబం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి నరసింహచారి, ఆర్‌ఐ అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు




**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ డాక్టర్ ఎన్. వాణి అన్నారు. బుధవారం మండలంలోని గుడిబండలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ కోదాడ యూనిట్ ఆఫీస్ కార్యాలయ భవనాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అద్దె భవనాల్లో తరచూ కార్యాలయాలను మార్చడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని సొంత భవనాల ఏర్పాటుతో ప్రజల సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు. కోదాడ యూనిట్ కార్యాలయంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. విశాలమైన స్థలంలో ప్రశాంత వాతావరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిల సహకారంతో కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయానికి రెండు ఎకరాల భూమి కేటాయింపుతో కొత్త కార్యాలయం ఏర్పాటుకు అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ జయప్రకాష్ రెడ్డి, కోదాడ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జిలాని షేక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.ఆర్.చరణ్, గుడిబండ సర్పంచ్ నాగయ్య, పలు రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది ఉన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో చోరీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి చోరి జరిగింది. దేవాలయానికి సంబంధించిన సుమారు మూడు లక్షల రూపాయల విలువగల సామాగ్రి దొంగతనం జరిగినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని కల్మల్ చెర్వుకు వెళ్లే మెయిన్‌రోడ్డులో అయ్యప్ప స్వామి దేవాలయం ఉంది. రోజులాగా మంగళవారం ఉదయం అర్చకులు పూజకు వెళ్లే సమయంలో ఆలయంలో పనిచేస్తున్న ఒక వ్యక్తి వెనుక వైపు నున్న స్టోర్ రూమ్‌కు వెసి ఉన్న తాళం వంకర బోయి ఉండటం చూసి నిర్వాహకులకు విషయం తెలిపారు. నిర్వాహకులు స్టోరూంకి మరోక తాళం వేయమని చెప్పడంతో సదరు వ్యక్తి స్టోర్ రూమ్ తెరిచి చూసినప్పుడు అందులో సామాగ్రంత ఉందని, మరోక తాళం వేసి అతను ఇంటికి వెళ్లిపోయారు. సాయంత్రం పూజ సమయంలో సదరు వ్యక్తి చూడగా స్టోర్ రూమ్ తాళం పగులగొట్టి ఉండటంతో అనుమానం వచ్చి విషయాన్ని నిర్వాహణ కమిటికి తెలియజేయగా గది తెరిచి చూడగా సామాగ్రి లేకపోవడంతో దొంగతనం జరిగినట్లు భావించచి సమాచారాన్ని ఆలయ నిర్వాహకులు వచ్చి ఆలయానికి సంబంధించిన మూడు లక్షల రూపాయల విలువగల సామాగ్రి దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. ఆలయంలో వార్షికోత్సవాలకు నిర్వహించి 47 ఇత్తడి కుందులు, కొన్ని పెద్ద ఇత్తడి కుండీలు, విలువగల బిందెలు, ఇతర సామాగ్రి పోయినట్లు నిర్వాహకులు గుర్తించారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** ధాన్యం కొనుగోలు ఎగుమతులను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పిట్టంపలి వెలిమినేడు, చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలు, తరుగు పేరుతో రైతులు దోపిడీకి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతులకు సరైన రవాణా పరిస్థితులను ఏర్పాటు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. లారీలు ధాన్యం లోడ్‌తో వచ్చినా మిల్లర్లు సకాలంలో దిగుమతి చేసుకునే పరిస్థితి లేదన్నారు. రైతులకు తారుబాళ్ళు లేక వర్షాలు వస్తే ధాన్యం తడిసే అవకాశం ఉందని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వీరారెడ్డి తెలిపారు. ఆయన వెంట పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నాయకులు అరూరి శ్రీను, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, మెట్టు నర్సింహ్మా, లడే రాములు, సరకంటి మోహన్‌రెడ్డి, కోనేటి రాములు, పంది నరేష్ పాల్గొన్నారు.



## కొలువుదీరిన పాత కార్యవర్గం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** హైకోర్టు ఇచ్చిన అదేశాలతో గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం పాత కార్యవర్గం బుధవారం మరోసారి కొలువుదీరింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమిటిలను రెండు నెలల క్రితం రద్దు అయిన విషయం తెలిసిందే. దీనిపై ఇటీవల హైకోర్టు పాత కమిటిలను కొనసాగిస్తూ సహకార సంఘాల బాధ్యత నిర్వహించాలని అదేశాలు ఇవ్వడంతో కీతవారిగూడెం పాలకవర్గం బుధవారం కోలువుదీరింది. సహకార సంఘ చైర్మన్‌గా జుట్టుకొండ సత్యనారాయణ పదవి బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా దూరి అంజయ్య, దాసరి నర్సమ్మ, బొల్లేపల్లి రామనాథం, జల వీరస్వామి, కడప రజిత, ముప్పారపు రామయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, కృష్ణ, నాగేశ్వరరావు, సుకన్యలు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ సిఈవో కనకయ్య, సిబ్బంది దొంగల శ్రీనివాస్, పాలెల్లి అంజయ్య, నకిరేకంటి సాయిలు, కాట్రేవుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## స్వీయగణనలో భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతి ఒక్కరూ స్వీయగణనలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం జనగణన 2026లో భాగంగా ఏర్పాటు చేసిన స్వీయ గణన గడువు ఈనెల 10తో ముగియనున్న నేపథ్యంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరుతూ జిల్లా కేంద్రంలో మారథాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. స్వీయ గణన ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా, ఖచ్చితత్వంతో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 10వ తేదీలోపు ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ప్రతి కుటుంబం తమ వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, ఆర్‌డిఓ వేణు మాధవ్, సిపిఓ ఎల్. కిషన్, సూర్యాపేట, సెన్సస్ జిల్లా ఇంచార్జి ఇస్లావత్ హోబాలాల్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంత రెడ్డి, సూర్యాపేట కలెక్టర్ కార్యాలయ, రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు ఫిర్యాదు

**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపాలిటి పరిధిలోని 32వ వార్డులో అధికార పార్టీ నాయకుడు మున్సిపాలిటి స్థలాన్ని అక్రమించుకుని ఏర్పాటు చేసుకున్న డబ్బాకొట్టును తొలగించాలని బుధవారం బిఆర్‌ఎస్ వార్డు ఇన్‌ఛార్జి మాదాల ఉపేందర్ మున్సిపల్ కమిషనర్ రమాదేవికి ఫిర్యాదు పత్రం అందజేశారు. గతంలో ఈ స్థలంలో గ్రంథాలయం ఉందని, అయితే కొద్ది శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయాన్ని కూలగొట్టి చదునుచేసి మున్సిపాలిటి వాహనాలు నిలిచేందుకు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో లక్షల రూపాయల విలువ చేస్తుందని పేర్కొన్నారు. సదరు అధికార పార్టీ నాయకుడు ఆ స్థలాన్ని అక్రమించేందుకు డబ్బకొట్టును ఏర్పాటు చేశారని, తక్షణమే తొలగించాలని ఉపేందర్ పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబుకు, వైస్ చైర్మన్ మల్లేశ్వరికి ఫిర్యాదు పత్రాలు అందజేసినట్లు ఉపేందర్ తెలిపారు.



## ప్రజా పాలనలో అందరికీ న్యాయం

**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన పాశం యాదిరెడ్డి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ,కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, కోడి సుష్మావెంకన్న, కటకం రమేష్ , కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య , షేక్ ఖలీల్ , మొగుదాల సత్తమ్మ , షేక్ సలీమా వార్డు ఆఫీసర్లు శ్రీరాములు , సాయిరాం , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/మునగాల:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పడిశాల నాగరాజు అన్నారు. బుధవారం మ ండల పరిధిలోని సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రతి పేదవాడికి సరైన న్యాయం జరిగే విధంగా రూపొందించారని ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిమార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పుల్లూరి ముత్యాలు, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరాములు, ఉదయ్, వెంకన్న, వినయ్, శివ పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆధిక దిగుబడిని సాధించాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ అన్నారు. బుధవారం రైతు వారోత్సవాల సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పంటల వైవిధ్యం పెంపు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ షేక్ బషీర్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కమిటి పనిచేస్తుందన్నారు. రైతులు, పిఎసిఎస్‌చైర్మన్లు, డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## పేద వర్గాలకు గూడు, నీడ కల్పించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేద వర్గాలకు గూడు, నీడ కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం కోసం పనిచేస్తుందన్నారు. బుధవారం మండలంలోని తడకమళ్ల గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఆయన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పేదవారికి కూడా సొంతింటి కల నెరవేర్చలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నరేండ్లలో నెరవేర్చిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి లబ్దిదారుడికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత తమదేనన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని, మిగిలిన అర్హులందరికి త్వరలోనే ఇల్లు అందిస్తామన్నారు. పూరి గుడిసెలు, పాత మట్టి మిద్దెలులేని రోజులు చూడాలన్నదే తన ఆశయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, తక్కెళ్లపాడు మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై ఉక్కుపాదం : ఎస్‌పి



**ప్రజాపక్షం/మోతె :** జిల్లాలో అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. బుధవారం మండలంలోని మామిళ్ళ గూడెం టోల్ ప్లాజా వద్ద చెక్‌పోస్ట్‌ను పరిశీలించి మాట్లాడారు. పశువుల అక్రమ రవాణా ఇసుక వరి ధాన్యం పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా పెట్టడం జరిగిందని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 7 చెక్‌పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అంతర్ జిల్లా వాహనాల తనిఖీలను పరిశీలించారు. చెక్‌పోస్ట్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలలో ఏడు అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఈ చెక్‌పోస్ట్‌ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తుల కదలికలపై పూర్తిస్థాయి నిఘా ఉంచామని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ అజయ్ కుమార్, చెక్‌పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

## నేత కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/రామన్నపేట :** సిరిపురం గ్రామం చేనేత సహకార సంఘం భవనము నందు (వీవర్స్) చేనేత కార్మికుల కొరకు హెల్త్ క్యాంప్ గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి సిరిపురం మరియు వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధాశ్రీనివాస్ ప్రారంభించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ విజయ్, ఎముకల వైద్యులు డాక్టర్ రవి, కంటి వైద్యులు డాక్టర్ సోనాలి భరద్వాజ్, చౌటుప్పల్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, ఆప్తలామిక్ ఆఫీసర్స్ డి.పద్మ, గాయత్రి, మునిపంపుల పిహెచ్‌సి సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొని మొత్తం 111 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో పురుషులు 63 మంది, మహిళలు, 48 మంది పాల్గొని 14 మందిని జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ముడుదుడ్ల అనూష రమేష్, సొసైటీ డైరెక్టర్ గుండు రాజు, సంగిశెట్టి వెంకటమ్మ, కార్యవర్గ సభ్యుడు రాపోలు రమేష్, వార్డు మెంబర్ కృష్ణమాచారి, పున్న వెంకటేశం, మిరియాల భాస్కర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆందోళన

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** మండలంలోని బాలెంల గ్రామానికి చెందిన రైతులు బుధవారం ధాన్యం కొనుగోలు సమస్యతో ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులుగా తమ పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల్లో ఉంచినా ఇప్పటికి అధికారులు కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి ప్రతి క్వింటాల్‌కు 6 నుంచి 7 కిలోల వరకు తరుగు పేరుతో ధాన్యాన్ని తగ్గిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాల్ సదుపాయం కల్పించకపోవడంతో రైతులే సొంతంగా పట్టాలు తెచ్చుకొని ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయినప్పటికి తమ సమస్యలను పట్టించుకునే నాధుడే లేకపోవడం బాధాకరమని వాపోయారు. ఇప్పటికే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఇదే పరిస్థితి కొనసాగితే కేంద్రాల్లో ఉన్న ధాన్యం మొలకలెత్తి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు చేసి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.






## ప్రజలు జనగణనకు సహకరించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ ప్రజలు జనగణనకు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ గణవేని శ్రీనివాస్ అన్నారు. సెన్సస్ 27 కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్యూమరేటర్లకు మంగళవారం మెటీరియల్ అందచేసి ఆయన మాట్లాడారు. జనగణనలో భాగంగా ఎన్యూమరేటర్లు ఈనెల 11 నుంచి ఇళ్లు, భవనాలు, వాహనాలు తదితర వివరాలు సేకరిస్తారని, పట్టణ ప్రజలు పూర్తి వివరాలు అందచేసి సహకరించాలన్నారు. సమగ్ర వివరాలను ప్రభుత్వం వద్ద ఉంటేనే పాలన సులువవుతుందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి అందించగలుగుతామన్నారు. వివరాలు అందచేయడంలో ప్రజలు ఎటువంటి అపోహాలకు పోవద్దని, ఖచ్చితమైన వివరాలను తెలపాలన్నారు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు స్వీయ నమోదు చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి ఆక్రమణకు గురి కాలేదు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలో ఉన్న భూమి ఎలాంటి ఆక్రమణకు గురి కాలేదని ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త మదిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం కొందరు వ్యక్తులు తనపై కుట్ర పని ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై కక్షపూరితంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేశానని తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారని. నేను ఎలాంటి భూమి కబ్జా చేయలేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను కబ్జాలకు గురి చేసే వాళ్ళం కాదని వారి కుటుంబీకులు తహసిల్దార్ కార్యాలయానికి భూమిని విరాళంగా ఇచ్చామని అలాంటి పేద పిల్లల చదువుల కొరకు కూడా తమ కుటుంబం కృషి చేస్తుందని అలాంటి మా కుటుంబం పై నిరాధారమైన విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

## ఉపాధి హామీ పనులు చేసుకొని ఆదాయాన్ని పొందాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** ఉపాధి హామీ పథకంలో పనిచేసే వేజ్ సీకర్స్ అందరూ పనులను వినియోగించుకొని ఆదాయాన్ని పొందాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో జరుగుతున్న ఫాం ఫాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు కావలసినవారు గ్రామపంచాయతీ పంచా యతీ కార్యదర్శి క్షేత్ర సహాయకులను పని కోరిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. పని ప్రదేశంలో మంచినీరు నీడ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ 40 మందికి ఒక మెట్ చొప్పున తీసుకొని ఫేస్ అథెంటికేషన్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా హాజరు మెట్ల ద్వారా తీసుకొని సకాలంలో అప్లోడ్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాలస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ సునంద, ఉపాధి హామీ వేజ్ సీకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన గ్రామసర్పంచ్

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో మల్లం ముత్తమ్మ మృతుదేహానికి గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పూలమాలలు వేసే నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాటపెల్లి సిద్ధమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ కార్యదర్శి రవ్వ నర్సింహా, సింగణబోయిన జంగయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్, శ్రీరాములు పాల్గొన్నారు.



## అన్నదానం

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ హరహరపుత్ర అయ్యప్పస్వామి సన్నిదిలో గత సంక్రాంతి పండుగ నుండి ప్రారంభమైన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ 17వ వారంవిజయవంతంగా నిర్వహిస్తున్నారు. చెన్నారం వాస్తవ్యులు కె.సైదులు గురుస్వామిగురవమ్మ దంపతులు వారి కుమారుడు సాయినాథ్లు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయ ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, అర్వపల్లి సత్యనారాయణ, జిగిని ప్రసాద్, సాతులూరి మణికుమార్, కొక్కిరేణి రామారావు, ప్రభాకర్, కుక్కడపు గోపాలకృష్ణ, శివాజీనాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాష్ట్ర ప్రభుత్వ వైద్య అధికారులు నిర్వహించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొమురు శ్రీకాంత్ అన్నారు. బుధవారము మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో చినరావులపల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఉచిత వైద్యంతో పాటు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 150 మందికి టీబీ, స్కానింగ్ బీపీ, షుగర్, క్యాన్సర్ పలు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జోష్న, విజయ, సరస్వతి, శాంతి కుమారి, ప్రభాకర్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఈ నర్సింహులు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా ప్రణాళికలను చేయడం జరిగిందని ఇందులో భాగంగా గ్రామంలో ఎక్కడ వైర్లు వేలాడుతున్నాయే వాటిని మార్చి నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# సమన్వయంతో పనిచేయాలి:కమిషనర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** స్వచ్ఛ సర్వేక్షణ్ 2026లో మెరుగైన ర్యాంకు సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర ఆదేశించారు.బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ ఎక్కువగా నమోదయ్యేలా మెప్మా సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలని,క్యూఆర్ కోడ్,మొబైల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మౌలిక వసతులు కల్పించాలని, ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రధాన జంక్షన్ల వద్ద ప్రజలకు ఉపశమనంగా షేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఈఈ బి.రాములు,ఎసీపీ జె.కృష్ణవేణి, డీఈఈ పి.అశోక్,ఏఈ అసీమ్ బాబా,ఆర్ఓ జి.శివరామ్ రెడ్డి, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ముఖ ఆధారిత గుర్తింపును రద్దు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వృద్ధాప్య పెన్షన్ల కోసం ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ వల్ల లబ్ధిదారులు, ముఖ్యంగా వృద్ధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెన్షన్ల దారుల ముఖ ఆధారిత గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, బస్వాపురం గ్రామాలలో పెన్షన్ల దారుల సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలిముద్రలు సరిపోలని వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ పోందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ ఆధారిత గుర్తింపు పెట్టడం వల్ల ఫేస్ రికగ్నిషన్ సరిగ్గా పనిచేయక పోవడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏక్కడో పెన్షన్ల పంపిణీలో జరిగిన అవినీతి సాకుగా చూపించి మొత్తం పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టడం కరక్టు కాదని, పెన్షన్ల కోసం ఎర్రటి ఎండలో వృద్ధులు అవస్థలు పడుతున్నారని, ఫోన్లో ముఖం ఆధారితం రాకపోవడం వల్ల పలుమార్లు ఆఫీస్ చుట్టూ తిరిగి అలసిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ముఖ ఆధారిత గుర్తింపు తీసివేసి పెన్షన్ల దారులకు పాత పద్ధతిలో పెన్షన్లు ఇవ్వాలని నర్సింహా కోరారు.

# లోకూర్ కమిషన్ రిపోర్ట్‌ను ప్రజల ముందు ఉంచాలి

**టిఆర్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ చత్తీస్గడ్ పవర్ కొనుగోలు విషయంలో జస్టిస్ లోకూర్ కమిషన్ రిపోర్టును పబ్లిక్‌లో పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం ప్రజలను మోసం చేయడమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్ముతో పన్నుల రూపంలో వచ్చిన నిధులను పవర్ ప్లాంట్ల నిర్మాణంతోపాటు పవర్ కొనుగోలుకు ఖర్చు చేశారని ఈ విషయంలో అనుమానాలు రావడంతో లోకో కమీషన్ వేసినట్లు తెలిపారు. ఈ కమీషన్ అనేక అనుమానాలను వెల్లడించిందని ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం కలిసి చేస్తున్న దోపిడి బయటపడకుండా రిపోర్టును బహిర్గతం చేయకుండా సిబిఐకి అప్పగిస్తుందన్నారు. లోకూర్ కమీషన్ రిపోర్టును పబ్లిక్‌లో పెట్టాలని నాడు ఒక మెగావాట్ కొనుగోలుకు రూ.6 కోట్ల 75లక్షలు కాగా రూ.10కోట్లకు పెంచారని, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సి ఉండగా ఏడు సంవత్సరాల సమయం పట్టిందన్నారు. బొగ్గు గనులకు దగ్గరగా పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాల్సి ఉండగా దూరంగా ఏర్పాటు చేయడంతో రవాణా ఖర్చులు రూ.800కోట్లు సంవత్సరానికి అవుతున్నాయన్నారు. చతీస్గడ్ నుంచి కొనుగోలు చేసిన కరెంటు వాడకుండానే రూ.630కోట్లు ఎలా చెల్లించారని లోకూర్ కమీషన్ అనుమానాలు వ్యక్తం చేసిందన్నారు. కారకులైన వారిని శిక్షించకుండా రిపోర్టును సిబిఐకి అప్పగిస్తూ రాజకీయ అండర్స్టాండింగ్‌తో ప్రభుత్వం వ్యవహరిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మామిడి అంజయ్య, మీర్ అక్బర్, కుంభం నాగరాజు, కొన్నె మంజుల, ఆవుల అంజయ్య, బొల్లె సైదులు, నేలచర్ల మధు ప్రజాపతి, బానోతు చాంప్లా, వట్టె లింగరాజు, పిడమర్తి ఉపేందర్ పాల్గొన్నారు.

## పెరిక కుల కార్పోరేషన్ చైర్మన్‌గా వెంకటేశ్వర్లు (డివి)



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ పెరిక కుల కార్పోరేషన్ చైర్మన్‌గా హుజూర్‌నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దొంగరి వెంకటేశ్వర్లును (డివి) నియమిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెం గ్రామానికిచెందిన వెంకటేశ్వర్లు తన సొంత గ్రామానికి 1995లో ఉప సర్పంచ్‌గా, 2001, 2006లో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2013లో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా, 2020లో బూరుగడ్డ పిఏసిఎస్ చైర్మన్‌గా, జిల్లా సహకార సంఘ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పిసిసి సభ్యులుగా కొనసాగుతున్న దొంగరి వెంకటేశ్వర్లు రాష్ట్ర బారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రధాన అనుచరునిగా ఉన్నారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు నియామకం పట్ల పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.



## గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజుకు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆలకుంట్ల నాగరత్నరాజును జిల్లా కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో గురువారం నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,తిప్పర్తి పిఏసిఎస్ చైర్మన్,డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,రాయినీగూడెం గ్రామ సర్పంచి బొంత రాములు శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ ల పదవీకాలం పొడిగించడం చాలా అభినందనీయమని అన్నారు. రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసి వారికి డబ్బులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే చిరస్మరణీయం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజలకు నిస్వార్థంగా చేసిన సేవ ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.నకిరేకల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు పల్లె విజయ్,చింత స్వాతి శివమూర్తి పదవీకాలం పూర్తీ అయిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులోనూ మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నాయకులు కట్టంగూరు నకిరేకల్ మాజీ జెడఃపిటిసిలు బి.బలరాం, మాద ధనలక్ష్మి,సోమ యాదగిరి,నవీన్ రావు,మారం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సదుపాయాలను రైతులు సద్వినియోగం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి , మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి లు అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, మార్కెట్ కమిటి సభ్యులు అందె రామకృష్ణ, మధుసూదన్‌రెడ్డి, కొడాలి పట్టయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రేపు ఉదయం ఎస్‌సి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మునయ్య తెలిపారు. అభ్యర్థులు తమ వెంట దరఖాస్తు ఫారం,కులం,ఆదాయం, విద్యార్హత ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని సూచించారు.అర్హులైన అభ్యర్థులు సకాలంలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## కరాటే సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు బుధవారం కరాటే సమ్మర్ క్యాంప్‌ను దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్‌రావు, అధ్యక్షులు ఎన్‌విటి సభ్యులతోకలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్,కోశాధికారి కృష్ణకిషోర్, లీడల్ అడ్వైజర్ ఉమామహేష్, పంతు, ఏటివో ఐడి ప్రసన్న కుమార్, కరుణాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వెంకటేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. సమ్మర్ క్యాంప్‌కు కరాటే కిట్లను అందించిన నెలవలపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డికి స్పోర్ట్స్ అసోసియేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా నాగులంచ వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** తాటికల్ పిఎసిఎస్ చైర్మన్ గా బుధవారం నాగులంచ వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.గతంలో పాలకవర్గాలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు తప్పు పడుతూ తిరిగి పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశించిన విషయం పాఠకులకు విధితమే.ఈ సందర్భంగా చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ నాగేశ్వరరావు,జమీల్, సీఈఓ నాగరాజు,జగన్మోహన్ రెడ్డి,భూపతి శ్రీకాంత్, నకిరేకంటి నాగరాజు,తరాల అభిమన్యు ఉన్నారు.

## రైల్వే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి..నవీన్

**ప్రజాపక్షం/డిండి;** రైల్వే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని బుధవారం డిండి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి హాజరైన ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రధానికి పోస్టు కార్డు ద్వారా ఉత్తరం పంపారు. రైల్వే శాఖలో 2.75లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికి నియామకాలు జరగడం లేదని, ఉద్యోగాలలో 2శాతం కోత నిర్ణయం యువతకు అన్యాయమని అన్నారు. ఖాళీలు భర్తీ చేయడంలో, ఆర్‌ఆర్‌బి ఫలితాలు వెల్లడించడంలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కోశాధికారి మధుకర్, ఆదిల్, గోవర్ధన్, సిద్దు, శశివరన్, కొండల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధి, రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణాభివృద్ధి, రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం పట్టణంలో 17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,మున్సిపల్ పాలకవర్గ ముగింపు సభ,రైతు వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన పలు అంశాలపై మాట్లాడారు.నకిరేకల్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపాలిటీలో నిన్న,నేడు కలిపి సుమారు 17 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు,మౌలిక వసతులు,కాలంవారి కుంట ఆధునీకరణ పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేశారని,వాటితో పనులను త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.పట్టణంలోని పేదలకు అర్హత మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధం, తాగునీరు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు మహ్మద్ జామియా,మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్,ఈఈ గౌతమ్‌రాజ్,కౌన్సిలర్లు గాజుల సుకన్య,పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొత్తగూడెం వద్ద ట్రాఫిక్ లేకుండా చూడాలని ఫోన్ ద్వారా ఎసిపిని ఆదేశించిన ఎంపి చామల



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కొత్తగూడెం వద్ద ట్రాఫిక్ లేకుండా చూడాలని భువనగిరి ఎంపీ ఛాంసల్ కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం ఫోన్ ద్వారా ఏసిపిను ఆదేశించారు. పోచంపల్లి నుండి హైదరాబాద్కు వెళ్లే దారిలో కొత్తగూడెం టర్నింగ్ వద్ద ఫ్రూట్ మార్కెట్ లారీలు ఇతర భారీ వాహనాల రద్దీ దృష్ట్యా ప్రయాణికులు హాస్పిటల్కు వెళ్లేవారు, అలాగే డ్యూటీలకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రయాణించే వారికి ఈ పరిస్థితి మరింత కష్టంగా మారిన నేపథ్యంలో సమస్యను గమనించిన పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుత్తి బాల శంకర్ ఆయన దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే స్పందిస్తూ ఫోన్లో మాట్లాడారు. పండ్ల మార్కెట్ కోసం వచ్చే భారీ వాహనాలను ప్రత్యేక పార్కింగ్ స్థలాలకు పంపించి సీరియల్ గా అనుమతించాలని సూచించారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎంపీ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ట్రాఫిక్ ఏసీపీ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించే యువ ఎంపీగా అందరూ అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీ స్వామివారికి అష్టోత్తర



**ప్రజాపక్షం/భువనగిరి :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ, శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేశారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు.

## పిఏసిఎస్ చైర్మన్‌గా కొత్త రఘుపతి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** ఏసిఎస్ పరిధిలోని దొరకుంట, మంగలితండ, నల్లబండగూడెం గ్రామాల రైతుల సహకారంతో సొసైటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చైర్మన్ కొత్త రఘుపతి అన్నారు. బుధవారం మండలంలోని చిమిర్యాల పిఏసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న కొత్త రఘుపతి, పిఏసిఎస్ పరిధి సర్పంచులు కొత్త రఘుపతిని పిఏసిఎస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల సర్పంచ్ పాలకి సురేష్, నల్లబండగూడెం సర్పంచ్ అలసకాని భవాని శరబశ్వరరావు, మంగళతండ సర్పంచ్ ధరావత్ బాబ్జి, సిఇఓ జొన్నలగడ్డ కృష్ణ, డైరెక్టర్లు పాల్గొన్నారు.



## కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండించిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** జై శ్రీరాం అంటే పథకాలు వస్తాయా, పైసలు రాలి పడతాయ అంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తుర్కపల్లి మండల బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. తుర్కపల్లి మండలంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయం కోసం హిందువులపై విషం చిమ్ముతున్న పరిస్థితులు గమనిస్తున్నారని, ముఖ్య మంత్రి స్వయంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే ముస్లిం, ముస్లిం అంటే కాంగ్రెస్ అని చెప్పిన రోజు మీకు సోయి లేదా, అధికార మదంతో ఈరోజు హిందువుల సహనాన్ని పరీక్షించకండి అని, మీరు ఇలానే మాట్లాడితే కచ్చితంగా మీకు హిందువులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బూత్ అధ్యక్షుడు ఆకులభాస్కర్, తరుణిశ్రీహరి, శ్రీను, వంశీ, తధితర్లు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలు తెలుగు రాష్ట్రాల యువతీ యువకులకు ఉచిత భోజన వసతితో కూడిన డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కోసం అర్హత ఆసక్తిగల అభ్యర్థి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ డా ఎన్.కిషోర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాస్ అర్హతతో రెండు నెలల కోర్సుకై విద్యార్థులు ఒరిజినల్ జిరాక్స్ సర్టిఫికెట్స్ ఆధార్ కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ఫోటోలతో సంస్థలు ఈనెల 18న హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9133908000, 9133908111, 913390822, 9948466111 నెంబర్లకు సంప్రదించవచ్చు.

## రైతులు దళారులను నమ్మొద్దు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రైతులు దళారులకు దాన్యం విక్రయించి మోసపోవద్దని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నాడు. బుధవారం మండల కేంద్రంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని పండించిన పంటకు రూ.500 బోనస్‌తో పాటు ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మీనా, ఉప సర్పంచ్ గోల్ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జాకిరుద్దీన్, సీసీలు శ్రీలత, వివో అధ్యక్షురాలు సరిత, మమత, అలివేలు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల సందర్శన

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని గుడిమల్కాపురం పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు లేకపోవడం, వడ్లతూకం, చెల్లింపులో ఆలస్యం వంటి సమస్యలు ఉన్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సుర్వి యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధగోని శ్రీనివాస్, చిరంజీవి, నరసింహ, మహేందర్, లింగస్వామి, రైతులు పాల్గొన్నారు.



## ఏసిబి కార్యాలయం మార్పు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ,సూర్యాపేట,యాదాద్రి,భువనగిరి జిల్లాల అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) నల్లగొండ రేంజ్ కార్యాలయం పాత ఆర్‌బీ కార్యాలయం (పాత మున్సిపల్ కార్యాలయం) ప్రాంగణంలోకి మార్చబడింది. కావున ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను నేరుగా కొత్త ఏసీబీ కార్యాలయంలో సమర్పించవచ్చు. లేదా క్రింద పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేయడం ద్వారా,క్యూఆర్ కోడ్ ద్వారా సమాచారం అందించవచ్చు.సంప్రదించాల్సిన నంబర్లు: టోల్ ఫ్రీ నంబర్ 1064, రేంజ్ ఏసిబి డిఎస్‌పి ఎం. జగదీష్ చందర్ 9154388918,ఇన్‌స్పెక్టర్, బి. వెంకట రావు.

## డైవర్షన్లు కల్పించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఫ్లైఓవర్ నుంచి రౌండ్ వరకు ఏర్పాటు చేసిన డివైడర్ల వద్ద పలు ప్రదేశాల్లో డైవర్షన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని జీవీ మాల్, చెన్నై మాల్స్ వద్ద, గాంధీ బొమ్మ వద్ద, వినాయక గుడి వద్ద డైవర్షన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు మహేష్‌గౌడ్, నాగేందర్, జాని, రాజు, కృష్ణ, అశోక్‌లు ఉన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, దేవాలయ చైర్మన్ పైళ్ళ దామోదర్ రెడ్డి, డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## బొడ్రాయికి జలాభిషేకం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ఆత్మకూరు మండల కేంద్రంలో బొడ్రాయి గ్రామ ప్రజలు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలు మారమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ, కట్ట మైసమ్మ దేవతలకు బోనాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాలతో నేరాల నియంత్రణ...!



**ప్రజాపక్షం/హాలియా:** నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల ప్రాధాన్యత రోజు రోజుకి పెరిగిపోతుంది. మారుమూల గ్రామాలలో కూడా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ఆసక్తి చూపించడం పోలీసులు ఇన్నాళ్లుగా చేస్తున్న ప్రచారానికి ఫలితాలు ప్రారంభమయ్యాయి. దొంగతనాలు,ప్రమాదాలు,ఘర్షణలు,అక్రమ రవాణాలు తదితర నేరాలను పసిగట్టేందుకు ప్రధాన కూడళ్లలో ఈ నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తుండడంతో అక్రమాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు ఎంతో దోహదం చేస్తున్నాయి. ప్రధానంగా గత గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు నుంచి హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్ లు నిఘా నేత్రాల ప్రాధాన్యత వాటి ఆవశ్యకతపై ఎన్నో సమావేశాలు నిర్వహించి ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. పెద్ద గ్రామ పంచాయతీలలో వీటిని ఏర్పాటు చేయడం వలన నేరాల నియంత్రణ తగ్గుతుందని ఎవరైనా నేరం చేయాలనే ఆలోచన వచ్చిన ఈ నిఘా నేత్రాలు వారిని పట్టిస్తాయని పలు సందర్భాలలో వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగిన తర్వాత కొంతమంది ఉత్సాహం ఉన్న సర్పంచులు తమ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపడంతో పోలీసులు తమ వంతు సహకారం అందించారు. దీనిపై స్పందించిన కొందరు ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ఇబ్రహీంపేట, పులిమామిడి, అలీ నగర్ తదితర గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు స్పందించి పోలీసుల సహకారంతో కొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

# మే 25 క్రైస్తవుల మహాసభకు భారీగా తరలి రావాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మే 25న నిర్వహించనున్న క్రైస్తవుల మహాసభను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు భారీగా తరలిరావాలని ఎఐసిఎఫ్ పెదామాము డేవిడ్ రాజు జిల్లా కోఆర్డినేటర్ పిలుపునిచ్చారు.నల్లగొండ పట్టణంలోని సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫడరేషన్ (ఎఐసిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకుడు పి. డేవిడ్ రాజ్ పిలుపు మేరకు స్థానిక సంఘాలు,పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు,దైవజనులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 25న ఉదయం 10 గంటలకు ఎఐసిఎఫ్ అధినేత గద్దపాటి విజయ్ ఆధ్వర్యంలో జరిగే సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని నాయకులు తెలిపారు.క్రైస్తవ హక్కుల కోసం పోరాటం అనే అంశంపై జరిగే ఈ సభలో క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పనపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.దళిత క్రైస్తవులకు కల్పించాల్సిన హక్కులను తొలగించడం కుట్రపూరితమని విమర్శించారు.ఆనిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చర్చిలకు పరిమితం కాకుండా బయటకు వచ్చి ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డా. క్రిస్టఫర్, బిషప్ సమర్పణ్ కుమార్, రెవ. కన్నా డేవిడ్, రెవ. కట్టా మోసెస్, రెవ. ప్రవీణ్ కుమార్, ఫాదర్ జీవన్ కుమార్, బ్రదర్ జాకబ్, జేమ్స్, జయప్రకాశ్, పసల శౌరయ్య, ఎలీషా, ఆనంద్ ప్రసాద్, బాలరాజ్, పాల్ రాజ్, ప్రకాష్, ప్రభు చరణ్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వంగిన విద్యుత్ స్తంభం...

### టైట్‌గా హైటెన్షన్ వైర్లు
### నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ జాతీయ రహదారి565పై విజయ్ విహార్ అతిథి గృహం సమీపంలో విద్యుత్ స్తంభం ప్రమాదకర స్థితిలో వంగి ఉండడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని రోజుల క్రితం ప్రొక్లెయినర్ తగిలి ఈ స్తంభం సుమారు 2025 డిగ్రీలు వంగిపోయింది. దీనికి అనుసంధానంగా ఉన్న హైటెన్షన్ లైన్లు అత్యంత టైట్‌గా లాగబడి ఎప్పుడు తెగిపడతాయోనని భయాందోళన నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలిపే ఈ కీలక రహదారిపై వాహన రాకపోకలు భారీగా ఉంటాయి.రోడ్డు పక్కనే స్పష్టంగా కనిపిస్తున్న ఈ ప్రమాదకర స్తంభంపై అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. హైటెన్షన్ వైర్లు తెగిపడితే ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరిగాక కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, వంగిన స్తంభాన్ని తక్షణమే మార్చి హైటెన్షన్ లైన్లను సురక్షితంగా పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా గట్టుపల్లి నర్సిరెడ్డి బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రభుత్వ ఆదేశాల మేరకు గత జీవోను రద్దు చేసి పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని నిర్ణయించడంతో బుధవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్‌గా గట్టుపల్లి నర్సిరెడ్డి, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులతో సమన్వయం చేసుకుని ఇబ్బందులు తొలగిస్తామన్నారు. అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యల పరిష్కారానికి ఆర్‌డిఓ,తాసి తహసీల్దార్‌తో చర్చించారు.లారీలు సకాలంలో వచ్చేలా చూడాలని అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఏరెడ్ల వెంకట్ రెడ్డి,ఆది రెడ్డి,తావూరియా,బెల్లి సత్తయ్య,యాలాద్రి సత్యనారాయణ,హరీష్,సీఈవో నితీష్ కుమార్, కార్యాలయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం తూకంలో రైతులను నిలువ దోపిడీ అరికట్టాలని రాస్తారోకో

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ధాన్యం తూకంలో రైతులను నిలువ దోపిడీ అరికట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాస్తారోకో చేశారు.పోచంపల్లి మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు విషయంలో తూకం అదనంగా వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు బుధవారం పలు కేంద్రాలు సందర్శించిన సందర్భంగా రైతులు ధాన్యం తూకం వేసే సందర్భంలో వారు నుండి అదనంగా తూకాన్ని వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు సత్తిరెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, పెడం రాజు, షాహిద్ అలీ, చుక్క రజినీకాంత్, సోమయ్య శ్రీను పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డ్రైవర్‌పై ద్విచక్ర వాహనదారుడి దాడి

**మర్రిగూడలో ఘటన,నిందితుడిపై కేసు నమోదు**

**ప్రజాపక్షం/మర్రిగూడ:** దారి ఇవ్వలేదనే కారణంతో ఓ ద్విచక్ర వాహనదారుడు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.నల్లగొండ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు నల్గొండ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా,వట్టిపల్లి నుంచి మర్రిగూడకు వచ్చే మార్గంలో జక్కలి నరసింహ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై బస్సు వెనుకే ప్రయాణిస్తున్నాడు.తన వాహనానికి దారి ఇవ్వలేదనే కోపంతో మర్రిగూడ చౌరస్తాలో బస్సు ఆపి డ్రైవర్ మర్రి ఆంజనేయులుపై దాడి చేశాడు. వెంటనే కండక్టర్,ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓఆర్‌ఎస్, నీళ్ల టిన్నులు అందజేత



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు బుధవారం మేళచెరువు ప్రాంతంలో జరుగుతున్నటువంటి పనులను పరిశీలించి అనంతరం ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్, నీళ్ల టిన్నులు, అందించారు. సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణం 14వ వార్డుకు చెందిన కుచ్చుల సునీత పాండు యాదవ్ కుమార్తె వివాహలో భువనగిరిలో జరిగింది. ఈ వివాహ వేడుకకు భువనగిరి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆగ్రో రైస్ మిల్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ తిరుమణి నాగరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆగ్రో రైస్ మిల్ చైర్మన్ ఉప్పల వినోద్ కుమార్, మాజీ ఎంపిటిసి మచ్చ శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.